

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 12, మార్చి 2024




# 92 రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు



- సీఎం రేవంత్ రెడ్డి
- పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి..
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం...
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )-

తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజల అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.



2 లో..

## బిఆర్ఎస్, బిజెపిలు తోడు దొంగలు

ప్రగతి భవన్ బద్దలు కొట్టినం... కేసీఆర్ ని రోడ్డు కీడ్చినం..
-బిఆర్ఎస్ ను 100 అడుగుల గొయ్యిలో బొంద పెడతాం
-ఏం లక్ష్మణ్ బిఆర్ఎస్ తో కుమ్మక్కై మా ప్రభుత్వాన్ని పడగొడ్తావా?
-నేనింకా గేట్లు తెరవలె.... నీ ఎమ్మెల్యే లు టచ్ లోనే ఉన్నరు కేసీఆర్....
-బిఆర్ఎస్ అంటే బిల్లా రంగా పార్టీ
-10 ఎండ్లు ప్రజలను గోస పెట్టుకున్న సన్నాసి కేసీఆర్
-90 రోజుల్లోనే 5 పథకాలు అమలు చేసినం.
-అభివృద్ధి సూడలేక సత్తున్నరు... శాపనార్థాలు పెడుతున్నరు.
-బిఆర్ఎస్ బిజెపి లపై గర్జించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-కాంగ్రెస్ కి 14 ఎంపి సీట్లు ఖాయం
-1.50 వేల మెజారిటి తో బలరాం నాయక్ ని ఎంపి గా గెలిపించండి.
-ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డ... ప్రజా దీవెన సభలో రేవంత్ హాట్ కామెంట్స్



2 లో..

## ఉపాధ్యాయ నియామకాలు పదోన్నతులు చేపట్టాలి



2 లో..

# 92 రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు



పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

**-92 రోజుల్లోనే ఐదు గ్యారంటీలు**

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు



కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

**– భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు...**

కాంగ్రెస్‌కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని, కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు



వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమిటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ,కొండా సురేకా ,సీతక్క ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పొంగులేటి శ్రీబివాస్ రెడ్డి ,ఏఐసిసి నాయకురాలు, తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీప మున్సీదాస్ ఇల్లందు ఎమ్మెల్యే కనుక కోరం కనకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ ఆగమయి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ,మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య లు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్, బిజెపిలు తోడు దొంగలు



**మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ )**–కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రజా దీవెన సభలో భాగంగా సోమవారం మణుగూరు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ బిజెపి లు తోడు దొంగలేనని స్పష్టం చేస్తూ ఆ రెండు పార్టీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను ఎన్ని కష్టాలు పెట్టిన కష్టనష్టాలకోర్చి పార్టీని గుండెల్లో పెట్టుకొని చూసుకున్న నాయకులకు, తమ రక్తాన్ని చెమటగా మార్చి పార్టీ అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో, జిల్లాలో 10కి 9 సీట్లు సాధించి ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డ అని నిరూపించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజులలోనే ఐదు హామీలను నెరవేర్చి రాష్ట్ర సంపదను నేరుగా ప్రజలకే పంచాలనేది, ఇందిరమ్మ రాజ్యంలో సోనియమ్మ కల అని రేవంత్ స్పష్టం చేశారు. శ్రీరాముడి ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్ల బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. జిల్లాలో ఉన్న తొమ్మిది మంది ఎమ్మెల్యేలలో ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని భద్రాచలంలో ప్రారంభించడం అంటే ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత ఎంతటితో ఆలోచన చేయాలన్నారు.

కెసిఆర్ మాయమాటలతో గడచిన పదేళ్లలో రూ 7 లక్షల కోట్లు అప్పు నెత్తిన పెట్టి, ప్రజలను మభ్యపెడుతూ సాధించింది శూన్యం అన్నారు. తాము నాయకులం కాదని తెలంగాణ ప్రజలకు సేవకులమని గుర్తుచేశారు. 90 రోజుల్లో 24 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం చేసారన్నారు. కష్టాల్లో రాష్ట్రం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లకు రూ 22,500 ల కోట్లు ఖర్చుతో పక్క ప్రణాళికతో తమ క్యాబినెట్ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరున ఇస్తామని తమ సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ ప్రభుత్వం జోలికి వస్తే టిఆర్ఎస్‌ను వంద అడుగుల గోతిలో బొంద పెడతామని కెసిఆర్‌ని హెచ్చరించారు. తమ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి నేత లక్ష్మణ్ పార్లమెంటు ఎలక్షన్ల తర్వాత ఈ ప్రభుత్వం ఉంటుందా అని అంటున్నారని, బిజెపి వద్ద ఉన్న 8 మంది ఎమ్మెల్యేలతో ఏం చేయగలదని ప్రశ్నించారు. బిజెపి బీఆర్ఎస్ కుమ్మక్కై తమతో గోక్కోవాలని చూస్తే తానింకా కాంగ్రెస్ గేట్లు తెరవలేదని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనతో టచ్‌లోనే ఉన్నారని వారిని ఆపగలవా అని కెసిఆర్ కి సవాల్ విసిరారు. ఫామ్ హౌస్ కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి ఏనాడు తమ మంత్రులకు, ఎమ్మెల్యేలకు సమయం కేటాయించని కెసిఆర్ ని గుర్తు చేసుకొని ఎమ్మెల్యేల సిగ్గుపడుతున్నారని, నిత్యం అందుబాటులో ఉండే తన వద్దకు వచ్చి గోడు వెల్లబుచ్చుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక అయా, కొడుకులు శాపనార్థాలు పెడుతున్నారని, పిల్లి ఉట్టి పై శాపనార్థాలు పెడితే ఉట్టకి ఏమవుతుందని కెసిఆర్, కేటీఆర్ ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ అంటే బిల్లా రంగా పార్టీ అని అన్నారు., ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు కొల్లగొట్టారని, పేదవాడికి మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్, గిరిజనులకు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేశారని ఆరోపించారు. టిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కై ఒకరు ప్రకటించిన చోట మరొకరు తమ పార్లమెంట్





అభ్యర్థులను ప్రకటించడం లేదని, ఇది వారి తెరచాటు పొత్తుకు అద్దం పడుతుందన్నారు. ఖమ్మంలో నామ నాగేశ్వరరావుని, నిజామాబాద్ లో కవితని, మహబూబాబాద్ లో మాలోత్ కవితను అభ్యర్థులుగా ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. మహబూబాబాద్ ఎంపీగా బలరాం నాయక్ ను సభకు పరిచయం చేస్తూ లక్ష యాభైవేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ గడ్డమీద 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి. ఈ సభతో వెయ్యి ఏనుగుల బలం వచ్చిందని ఎవరైనా అడ్డు వస్తే పండబెట్టి తొక్కుతామని ప్రతిపక్షాలను హెచ్చరించారు. ప్రజా దీవెనసభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, రాగమయి పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, రోహిత్ చౌదరి, బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిప్పర్ లారీ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– కోయగూడెం ఓ.సి. నుంచి ఇల్లందు సి.యస్.పి కి బొగ్గు రవాణ చేయుటకు శ్రీదేవి ట్రాన్స్పోర్టు కాంట్రాక్ట్ అతి తక్కువ రేటుకు టన్నుకు రూ. 142, 1 టన్నుకు కిలో మీటరు 3.36 గా టెండర్ వేశారని ఈ సమస్యను పరిశీలించాలని కెఒసీ ప్రాజెక్టు అధికారికి టిప్పర్ల లారీ అసోసియేషన్ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెండర్ కంటే టన్నుకు రూ. 18 తక్కువగా టెండర్ వేశారని, ఇది లారీల మనుగడకే ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. రోజురోజుకి విడి భాగాలు రేట్లు, డీజిల్ కార్మికుల వేతనాలు పెరుగుతున్నాయని, కాని కాంట్రాక్టర్లు మాత్రం రేట్లు తగ్గించి టెండర్లు వేస్తున్నారన్నారు. కోయగూడెం ఓ.సి. ప్రభావిత ప్రాంతాలకు చెందిన భూనిర్వాసితులుగా ఉన్న మేము ప్రైవేటు ఫైనాన్స్ ద్వారా లారీలు కొనుగోలు చేసి కోయగూడెం ఓ.సి. పై ఆధారపడి బొగ్గు రవాణ చేస్తున్నామన్నారు. తమ తో పాటుగా ప్రత్యేక్షంగా, పరోక్షంగా లారీలపై డ్రైవర్లు, క్లీనర్లు మెకానిక్లు లాంటి సుమారు 10వేల మంది జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మనుగడ కోల్పోయి వీధినపడే విధంగా కాంట్రాక్టర్లు తమ వైఖరి మార్చుకోవడం లేదన్నారు. తాము ఈ టెండర్ను ఎదుర్కొనేందుకు కుటుంబ సభ్యులతో రోడ్డుపై ఎక్కి నిరసన తెలియజేయుటకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. టెండర్ ను తమరు పరీశీలించి తమకు సహకారం అందించి తమ మనుగడను కొనసాగించేందుకు సహాయం చేయగలరని ముక్తకంఠంతో వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు కోరం సురేందర్, అధ్యక్షులు ఎన్. నరసింహారావు, ఉపాధ్యక్షులు బోడ మంగీలాల్, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకటేష్, రామారావు, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి పూజలు

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం సీతారామ చంద్రుల స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. సీఎం హొదాలో తొలిసారిగా భద్రాద్రి వచ్చిన రేవంత్ రెడ్డికి ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి గర్భగుడిలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలసి పూజలు చేశారు. స్వామి వారికి సీఎం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పండుతులు వేద ఆశీర్వచనం స్వామి వారి ప్రసాదం అందజేశారు. దేవస్థానం ఈవో రమాదేవి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ నియామకాలు పదోన్నతులు చేపట్టాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్రంలోని 5వ షెడ్యూల్డ్ భూభాగంలోని ఏజన్సీ ప్రాంతంలో అదివాసీ గిరిజన నిరుద్యోగులతో మాత్రమే ఉపాధ్యాయ నియమకాలు, పదోన్నతులు చేపట్టాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేసినట్లు సంఘ నాయకులు సోమవారం తెలిపారు. ఏజన్సీ ప్రాంతాల్లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లోని ఉపాధ్యాయ ఖాళీలను ప్రత్యేక ఏజెన్సీ డి ఎస్ సి 2024 ద్వారా ఆదివాసీ గిరిజన నిరుద్యోగులతో మాత్రమే భర్తీ చేయాలని,ఏజన్సీ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులకు సంబంధించిన జీఓ నెం.3కి చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసామన్నారు. ఐటిడిఏ పరిధిలో పిజిటి చెంచు తెగలకు కేటాయించిన 56 ఎస్జిటి ఉపాధ్యాయ పోస్టులలో పనిచేస్తున్న సీఆర్టీ లను రెగ్యులరైజ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఏటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు, కబ్బాకుల రవి, పీర్ల కృష్ణ బాబు, కురసం అంజయ్య, ఉండం నాగేంద్రరావు, కృష్ణ, ఉడతలురి లింగయ్య, కోమరం సంతోష్,. విజయభాస్కర్, పాయం ఆనందరావు , చాపల రమేష్ బాబు , సిద్దబోయిన బిక్షమయ్య ,కల్తీ భాస్కరరావు బొగ్గుల లక్ష్మయ్య, లింగుస్వామి ,సగబాయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దీవెన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్) – మణుగూరులో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా దీవెన మహాసభకు బూర్గంపహాడ్ మండలం నుండి సోమవారం కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు బస్సులను ఏర్పాటు చేశారు. మండల కేంద్రం నుండి నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగే సభకు యువజన కాంగ్రెస్ నేతృత్వంలో సుమారు 150 మోటార్ సైకిల్ పై మణుగూరు బయలుదేరారు.యువజన కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్ నాయకత్వంలో యువకులు. కాంగ్రెస్ అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో యూత్ నాయకులు గుండె వెంకన్న, శనగ కిషోర్, సిర్రా నాని యాదవ్, బాలకృష్ణ, దుద్దుకూరి రమేష్ ,కన్నెబోయిన సారథి, సందీప్, నిమ్మల హరీష్, సంతోష్, కుమార్, సాయి, వంశి ,ముఖేష్, చందు, సతీష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ ప్రజా దీవెన సభకు లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ ప్రజా దీవెన సభకు భారీగా హాజరయ్యారు. వారితోపాటు మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఇంగువ రమేష్ ,చక్రవర్తి ,ఆవుల నాగిరెడ్డి ,ఎడంకంటి పెద్ద రోషి రెడ్డ,కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు తరలి వెళ్లారు.

## దశ దిన ఖర్మ లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ మెచ్చా, జడ్పీటీసీ పైడి..



దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్) –ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మాడ సత్యనారాయణ దశదిన ఖర్మ కార్యక్రమం మందలపల్లి గ్రామంలో సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరావుకు,జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు కు ఆప్తుడైన మాడా సత్యనారాయణ తో ఉన్న ఆత్మీయ బంధం గురించి మాజీ ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభిమాని, ఆప్తుడను కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,తదితరులు పాల్గొన్నారు.



## డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల ఆధ్వర్యంలో భారీగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరులో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగసభకు రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీగా తరళి వెళ్లారు. వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు కార్లు, ఆటోలు, బస్సుల్లో సీఎం సభకు మణుగూరు వెళ్లారు. కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనన్న ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.మణుగూరు బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డికి బహుకరించడానికి కొత్వాల నాగలి తయారు చేయించి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జారె జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ధి కిషోర్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, భరత్, ఉండేటి శాంతి వర్ధన్ , యూత్ కాంగ్రెస్ మధు, బట్టు ప్రవీణ్, వజ్జల రాము, భావ్ సింగ్, బట్టు లక్ష్మణ్, యూసుఫ్, సాంబయ్య, కామాచారి, బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎలెక్ట్రోల్ బాండ్స్ వివరాలు వెంటనే బయటపెట్టాలి-.సిపిఎం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఎలెక్ట్రోల్ బాండ్స్ వివరాలు వెంటనే వెల్లడించాలని సిపిఎం జాతీయ పిలుపులో భాగంగా పాల్వంచ ఎస్ బిఐ మెయిన్ శాఖ ముందు సిపిఎం పాల్వంచ పట్టణకమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ కార్యదర్శి దొడ్డారవికుమార్ మాట్లాడుతూ ఎలెక్ట్రోల్ బాండ్స్ పాలక పార్టీలకు క్విడ్-ప్రో విధానానికి అనుకూలంగా ఉన్నాయని గతంలోనే సీపీఎం హెచ్చరించిందన్నారు. అయినా ఇవి పారదర్శకంగా ఉంటాయని బీజేపీ బొంకిందని తన అనుకూల మీడియా, సోషల్ మీడియాలో అద్భుతం అని పొగిడించుకొన్నదని కానీ వాస్తవాలు దానికి విరుద్ధంగా ఉన్నాయని మొన్నటి సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందని అన్నారు. రూ 16 వేలకోట్ల బాండ్స్ కార్పొరేట్లు కొనుగోలు చేస్తే సుమారు రూ 7 వేల కోట్లు ఒక్క బీజేపీ ఖాతాలోనే జమయ్యాయని దీన్ని బట్టి కార్పొరేట్లకు లక్షల కోట్లు అప్పులు మాఫీ చేసి వెలకోట్లు బీజేపీ దోచుకొన్నదని ఆయన విమర్శించారు. కోర్టు తీర్పు లో వెంటనే ఎలెక్ట్రోల్ బాండ్స్ వివరాలు వెల్లడించాలని ఎస్ బిఐ ని ఆదేశిస్తే ఎస్ బిఐ మీనా మేషాలు లెక్కపెడుతూ మూడు నెలలు టైమ్ కావాలని సుప్రీం కోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని డిజిటల్ లావాదేవీలు జరిగేటప్పుడు వివరాలు ఇవ్వడం గంటల్లో పని అని కానీ బీజేపీ పాలకుల ఒత్తిడికి తల్గొగ్గి వివరాలు ఇవ్వకుండా నాటకాలు ఆడుతుందని సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించని ఎస్ బిఐచైర్మన్ ను కోర్టు ధిక్కార నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఏలోక్ట్రోల్ బాండ్స్ వివరాలు వెల్లడించే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఆపివేయాలని కేంద్ర పాలకులను నేరస్తులుగా చేర్చి విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇది ప్రధాన అంశం అవుతుందనే బీజేపీ కుయుక్తులు పన్ని వివరాలు ఇవ్వకుండా ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కే సత్య, వి.వాణి, ఎస్ కే నిరంజన్, పి.తులసిరామ్, దొడ్డ పద్మావతి, హామలి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం



అశ్వారావుపేట, సూర్య(మేజర్న్యూస్)-ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నాల్గొవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాల్గొవతరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం నాయకులు గడ్డం జ్ఞానేశ్వర్, గంగాధర్ల ఆదేశానుసారం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖునే జీతాలు ఇచ్చినందుకు గాను మా ప్రభుత్వ ఉద్యోగులను గౌరవించినందుకు గాను సిఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సంఘ నాయకులు వెంకన్న, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిలకలగండి ఆలయంలో వేలంపాట




అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్న్యూస్)-మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వెంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో జరుగు జాతర పురష్కరించుకొని దుకాణాల నిర్వహణకు నేడు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. చిలకలగండి దేవాలయంలో ఏప్రిల్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు జాతర మహోత్సవం జరుగుతుందని ఇందుకు గాను 5వ తేదీ నుండి 11వ తేదీ వరకూ ఏడు రోజుల పాటు జాతరలో కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరిచిప్పలు ప్రోగు చేసుకొనుటకు, ఐస్‌క్రీమ్‌కూల్‌డ్రింక్ అమ్ము కొనుటకు, లడ్డూ పులిహోర ప్రసాదం అమ్ముకొనుటకు గాను దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏడు రోజుల కాలపరిమితికి జరుగు ఈ వేలం పాటకు గాను ముందుగా ధరావత్ సొమ్ము చెల్లించి నేటి ఉదయం జరుగు వేలంపాటలో ఆసక్తి గల వారు పాల్గొనాలని, దేవాదాయ శాఖ నిబంధనల మేరకు వేలంపాట జరుగుతుందని తెలిపారు.

# అభ్యుదయ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణ





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఫుల్ కోర్టు రెఫరెన్స్ కు స్పందనగా జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ బొల్లేపల్లి లక్ష్మీనారాయణ అనేక సివిల్, క్రిమినల్ కేసులలు విజయవంతంగా వాదించారని, జడ్జీల ముందు ధైర్యం, పట్టుదలతో కేసులను వాదించేవారని, అవసరాన్ని బట్టి న్యాయాధికారులకు కూడా మార్గనిర్దేశం చేసేవారని కొనియాడారు.ఈ నెల 7వ తేదీన మృతి చెందిన సీనియర్ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణ అభ్యుదయ, వామపక్ష అభిమాని, గొప్ప న్యాయవాది అని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ అన్నారు.సోమవారం కొత్తగూడెం జిల్లా కోర్టు హాలులో జరిగిన ఫుల్ కోర్టు రెఫరెన్స్ లో ఆయన బొల్లేపల్లి జీవిత విశేషాలను కీర్తిస్తు ఫుల్ కోర్టు ముందు ఉంచారు.రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన బొల్లేపల్లి తన 92 వ ఏట మరణించారని, 1956 నుండి న్యాయవాద వృత్తిలో ఉన్నారని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, నవభారత్ ఫెర్రో అల్లాయ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు కొంత కాలం స్టాండింగ్ కౌన్సెల్ గా ఉన్నారని తెలిపారు.క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలు నిర్దోషులుగా బయట పడినప్పటికీ, వారిని మళ్ళీ నేరాలు చేయవద్దని మందలించేవారని, ఆయన ఒక సామాజిక నిపుణుడు అని కొనియాడారు.యువ న్యాయవాదులకు ఆయన మార్గదర్శి అని, ఆయన జీవితం యువ న్యాయవాదులకు స్ఫూర్తిదాయకం అని, స్వంత కృషితో, తనకు తానే మార్గదర్శిగా నిలిచాడని అన్నారు. యువ న్యాయవాదిగా కార్మికవర్గంతో కలిసి ఉండేవాడని, ప్రజల కోసం పనిచేసిన వారి కోసం ఉచితంగా పని చేసేవారని అన్నారు.1200 మంది నిరుపేద గిరిజన రైతుల కౌలు భూమిని రక్షించడం కోసం ఇళ్లేందు కోర్టులో ఆయన అవిశ్రాంతంగా పోరాడారని వ్యవసాయ భూముల పై గిరిజనుల హక్కులను కాపాడారని తెలిపారు. బొల్లేపల్లి లక్ష్మీనారాయణ ఎమర్జెన్సీ కాలం వరకు కమ్యూనిస్ట్ రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని, తన వ్యవసాయ భూమిలో నిర్మించిన గుడిసెలో పోలీసుల నుండి బాధితులకు ఆశ్రయం కల్పించారని, తన కార్యాలయంలో చాలా మంది న్యాయవాదులకు మార్గదర్శకత్వం వహించారని, ప్రజా తాత్విక చింతన పరుడని,అత్యంత సరళమైన జీవితాన్ని చివరి వరకు కొనసాగించారని ప్రశంసించారు. ఈ ఫుల్ కోర్టు రిఫరెన్సులో మొదటి అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎం శ్యాం శ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ, మూడవదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివనాయక్, ఏజిపి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, సీనియర్, జూనియర్,మహిళా న్యాయవాదులు, పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక సమస్యలపై సీఎంకి వినతి పత్రం అందజేసిన ఎన్‌టీయుసి నాయకులు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- ఇందిరమ్మ ఇళ్ల పంపిణి కార్యక్రమం సందర్భంగా పినపాక నియోజకవర్గం మణుగూరులో స్థానిక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రజాదీవెన బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు, వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,తదితరులు హాజరైనారు. ఈ సమావేశంలో వక్తలు లోక్ సభ ఎన్నికలలో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగినది.ఈ బహిరంగ సభకు ఐఎన్‌టీయుసి నాయకులు, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబెర్స్ నర్సింహారెడ్డి,ధర్మపురి, త్యాగరాజు, సమ్మ శ్రీనివాస్ రెడ్డి, వికాస్ యాదవ్, మహబూబ్, ఆల్బర్ట్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ లు కేజీఎం ఏరియా ఎండీ. రజాక్, కార్పొరేట్ పితంభ్రం, మణుగూరు కృష్ణంరాజు, ఎల్లందు వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ భాహిరంగ సభలో యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి కార్మిక సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగినది.

## ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం





అశ్వారావుపేట టౌన్, సూర్య(మేజర్న్యూస్)-అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మెరుపుకాలనీలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. మెరుపుకాలనీకి చెందిన పొట్టేళ్ళ పోలయ్య ఇంట్లో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. ఇంట్లో గల గ్యాస్ సిలెండర్ పేలిపోవడంతో మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. కాగా ఈ ప్రమాదంలో గృహోపకరణాలు, వస్తువులు, నగదు, వెండి బంగారు వస్తువులు, ఇతర దస్తావేజులు కాలిపోయాయి. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను చుట్టుపక్కల గృహాలకు వ్యాపించకుండా అదుపు చేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా మధిర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్లు నందిని విక్రమార్క



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** మహాశివరాత్రి సందర్భంగా మధిర శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, రెవిన్యూ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆ మృత్యుంజయ స్వామిని వేడుకొన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ . మహిళా నాయకురాలు చేబ్రోలు రమ .మాజీ మార్కెట్ చైర్మన్ రంగ హనుమంతరావు మున్సిపల్ కౌన్సిలర్ కోన దాని కుమార్ మునుగోటి వెంకటేశ్వర్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మండల నాయకులు నిడమనూరు వంశీ పారుపల్లి విజయ్ కుమార్ తన్నీరు రామకృష్ణ ఆదిమూలం శ్రీనివాస్ మాగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ

**రన్ ఫర్ జీసస్ కార్యక్రమంను విజయవంతం చేయండి**

**రండి కదలి రండి**





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (11)** : మండల ఐక్య క్రైస్తవ సమైక్య ఎఐసిసి, ఎన్సిసి, టిసిసి సంయుక్త ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ పోస్టర్ ను ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్, ఎన్సిసి రాష్ట్ర కార్యదర్శి గుర్రాల సత్యానందం, రాష్ట్ర కో ఆర్డినేటర్ గంగవరపు దేవ సహాయం, మండల అధ్యక్షులు తేళ్ళ ఎబినేజర్ ఆవిష్కరించారు.సోమవారం ఎన్ఎస్పి లో బెతస్తా ప్రార్ధన మందిరం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో క్రైస్తవ నాయకులు పోస్టర్ ను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు ప్రసంగించారు. క్రైస్తవులు ఐక్యతగా ఉండి మన ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజంలో ఎంతైనా ఉందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న క్రైస్తవులు ఈ నెల 30వ , తారీకున రన్ ఫర్ జీసస్ కొరకు ఒకే వేదిక పై వస్తున్నారని, అదేవిధంగా మనము కూడా ఒకే వేదికపై వచ్చి క్రీస్తు ప్రేమను ప్రకటించడం ఎంతో ప్రాముఖ్యమైనది అన్నారు. ఈనెల 30వ , తారీకున జరిగే యేసు కొరకు పరుగెత్తుట (రన్ ఫర్ జీసస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఐక్య క్రైస్తవ సమైక్య నాయకులు పిలుపునిచ్చారు. ఏఐసిసి ఎన్సిసి, టిసిసి సంఘాలు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. మార్చి 30వ , తారీకున శనివారం 8 గంటలకు యన్ ఎస్ పీ క్రాస్ రోడ్ కు చేరుకోవాలని , అక్కడ నుండి మెయిన్ రోడ్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, తెలిపారు. క్రైస్తవులంతా ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి దర్నసి బాలరాజు,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,గౌరవ అధ్యక్షులు సంజీవరావు, ఉపాధ్యక్షులు పేరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి,గౌడిపెరు జీవన్ కుమార్,ఆదూరి రాజశేఖర్, జీవి దాసన్న ,తిమోతి,పేతురు,సేవకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్

**సోమవారం మణుగూరు సభలో ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డా. కోటా రాంబాబు**



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు అన్నారు. ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఆరు హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నారని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 6 హామీలలో ఇప్పటికే మూడు హామీలను అమలు పరచగా సోమవారం మణుగూరు సభలో నాల్గోవ హామీని అనగా "ఇందిరమ్మ ఇల్లు" పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇంకా మిగిలిన రెండు హామీలను కూడా అతి త్వరలోనే అమలు పరచే దిశగా జరగబోయే కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది అని తెలిపారు. ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుతో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రకటించిన ఆరు హామీలు నెరవేరేలా ప్రజలకు పథకాలను అందిస్తున్నందుకు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నార న్నారు ఈరోజు మణుగూరు లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

## స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన ఎన్. వెంకటేష్



**ఖమ్మం సూర్య బ్యూరో :** స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా ఎన్. వెంకటేష్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కబడ్డీ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

***42 సంవత్సరాలుగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న నేతాజీ యువజన సంఘానికి ప్రశంసలు***





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని నేరడ గ్రామంలో గత మూడు రోజులుగా జరిగిన రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీల లో గెలిచిన క్రీడాకారులకు సీపీఐ శాసన సభా పక్ష నేత...కునంనేని సాంబశివరావు బహుమతి ప్రదానం చేశారు.లీగ్ లో జరిగిన ఫైనల్ మ్యాచ్ కి మల్లు నందిని క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.హోరా హోరీగా జరిగిన కబడ్డీ పోటీలలో ఖమ్మం టీమ్ ప్రధమ బహుమతి, గుంటూరు టీమ్ రెండవ ప్రైజ్, మూడవ ప్రైజ్ కృష్ణా క్లబ్, ఫోర్త్ ప్రైజ్ కొత్తగూడెం , ఐదవ ప్రైజ్ తనికెళ్ల, 6 ప్లేస్ కల్లూరు, 7 కొత్త గూడెం, 8 గంగుల నచరం ,9 కోమట్ల గూడెం, గెలుచుకున్నాయి.ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర నాయకులు హేమంత రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్ ప్రసాద్, జిల్లా నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి,రవీంద్ర బాబు,కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్, సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున్,దూసరి గోపాల్ రావు.గ్రామ నాయకులు దస్తగిరి, మంకెన నాగేశ్వర్ రావు, పాల్గొన్నారు. ఈ సందర్భం గా సాంబశివరావు గత 42 ఏళ్లు గా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న నేతాజీ యువజన సంఘం కి అభినందనలు తెలియ జేశారు

## అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా భాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్



**ఖమ్మం సూర్య బ్యూరో :** అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా ఏ. నరేష్ కుమార్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జారీ చేసిన బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో జయశంకర్ భూపాల్ నుండి బదిలీపై ఖమ్మం అడిషనల్ డిసిపి అడ్మిన్ గా భాధ్యతలు స్వీకరించారు.

# గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (11) :** పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి గ్రామసభలో అధికారులకు ఎంపీటీసీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్ వివరించారు.వారు మాట్లాడుతూ, డ్రైనేజీ లో నీరు సాగర్ కాలువలో కలిసేలా చేశారని, దానిని దారి మళ్లించి కాలువలో కలవకుండా ఏర్పాట్లు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన అధికారులను కోరారు. మధిర రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించినప్పటికీ అక్కడ డంపింగ్ వేస్తున్నారు. కావున,డంపింగ్ వేయకుండా అక్కడ చూసుకునేందుకు ఒక మనిషి ని కాపలా పెట్టాలని కోరారు.అక్కడ ఎస్సీల సమాధులను అవమానించే పనులు కాకుండా ,కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ లు,సీసీ రోడ్లు పనులు కోసాగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గృహ జ్యోతి లో జీరో కరెంట్ బిల్ ను పొందే అన్ని అర్హతలు వున్నప్పటికీ కంప్యూటర్ లో ఎంటరింగ్ సరిగా లేనందున ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారు,వాటిని సరిచేయాలని కోరారు. గ్యాస్ సబ్సిడీ పై ప్రజలకు క్లారిటీ వివరించాలని కోరారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కొరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆచర్లగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా 11 లక్షల 50 వేల రూపాయల సైడ్ డ్రైన్స్ పనులకు మంజూరైనాయి. ఈ పనులను ప్రారంభించేందుకు కొరట్లగూడెం ఎంపీటీసీ,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి హాజరై శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా పరిషత్ 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా 11 లక్షల 50 వేల రూపాయలు సైడ్ డ్రైనేజీకి మంజూరైనట్లు వెల్లడించారు.ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పనిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్,మాజీ సర్పంచ్ రేగూరి శ్రవణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ మాగం సైదులు,మారుతి గోపి,కే సీతారాములు,ఎల్ మల్లేశం,పాలకుర్తి పాపమ్మ, లిక్కిమద్దిరాజు, గ్రామ పెద్దలు పులిమి వీరారెడ్డి, దేవరపల్లి రమణమ్మ, మారుతి గోవిందు, లిక్కి వెంకటేశం, మారుతి కోటయ్య,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇరువురు అసిస్టెంట్స్ ప్రొఫెసర్లకు డాక్టరేట్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో పని చేస్తున్న ఇరువురు అసిస్టెంట్స్ ప్రొఫెసర్లకు డాక్టరేట్ పొందారు. వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యులు ఎన్.మాధవరావు,మరియు వృక్ష శాస్త్ర సహాయ ఆచార్యులు సి. హెచ్.శ్రీనివాస్ లకు (పీహెచ్ఎ) డాక్టరేట్ పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు.కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో మాధవరావు సమర్పించిన బిజినెస్ ప్రాక్టీసెస్ అండ్ ఫైనాన్సియల్ పర్మార్పెన్స్ యూస్ ఎంపిరికల్ స్టడీ ఆఫ్ లిస్టెడ్ కంపెనీ అందించారు. అదే విధంగా బోటని విభాగంలో శ్రీనివాస్ ట్రెడిషనల్ ప్లాంట్ యూజెస్ అండ్ ఇండిజనస్ నాలెడ్జ్ అనే పరిశోధనాత్మక గ్రంధాలకు రాజస్థాన్ సన్ రైజ్ యూనివర్శిటీ డాక్టరేట్ ను ప్రధాన చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఆధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# కోటమైసమ్మ తల్లికి బంగారుతాడు వితరణ





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి11)మండలంలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లికి భక్తులు బంగారునానుతాడు ను సోమవారం వితరణ చేశారు. ఖమ్మం పట్టణానికి చెందిన పసుమర్తి నాగేశ్వరరావు%--%పద్మజ దంపతులు అమ్మవారికి రూ.1.19 లక్షలతో బంగారు నానుతాడు చేయించారు.దాతలు దానిని ఆలయ పౌండర్ ట్రస్టీ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు కు అందజేశారు. బంగారు తాడును కోటమైసమ్మ అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మకు అలంకరింప చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా దాతలను ఆలయ అధికారులు సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది మూడు మోహన్,సాయిరాంశర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం,(సూర్య బ్యూరో):** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీ దారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన ఎస్డి యాకూబ్ తనకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 131 మరియు 132 మింతే కాలి ప్లాట్ నెంబరు 474 విస్తీర్ణం 125 గజములు తన స్వాధీనంలో కలదని, అట్టి స్థలంలో కరకట్ట నిర్మాణమునకు గాను నా యొక్క ప్లాట్ ను ప్రభుత్వం స్వాధీనం పరుచుకున్నారనీ దానికి బదులుగా ఇతర ప్రాంతంలో ఇంటి ప్లాటు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినైనది.ఖమ్మం నగరం వెంకటేశ్వర నగర్ కు చెందిన పి రజిత, వల్లాల స్వరూప రాణి, తాము కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నామని వెంకటేశ్వర నగర్ లో ఇంటి స్థలము కలదని ఇంటి నిర్మాణం నిమిత్తం గృహాలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినారు. మాటూరు పేటకు చెందిన ఎం వెంకట నరసమ్మ తాము పేదవారమని ప్రమాదంలో తన భర్త రెండు కాళ్లు విరగడం జరిగిందని నివసించడానికి ఎలాంటి ఇల్లు లేదని సైదల్లిపురంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తుని ముదిగొండ తాసిల్దార్ కు తగు చర్య నిమిత్తం ఆదేశించనారు. తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామం కు చెందిన బి జగన్మోహన్ రెడ్డి తన కుమారుడు ముగ్గుల జితేందర్ రెడ్డి కి జ్వరం రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి చేసిన వైద్యం వల్ల డ్రగ్ రియాక్షన్ అవ్వడం జరిగిందని హైదరాబాద్ డాక్టర్లు తెలియజేసినందున ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు.తల్లాడ మండలం కేశవపురం గ్రామంకు చెందిన మాగంటి కమల తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓఎస్సీకి ఆదేశించారు.గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అదరపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్. డి. ఓ. గణేష్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వైరా లయన్స్ క్లబ్‌లకు అవార్డుల పంట



ఉత్తమ క్లబ్బులుగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్

**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఉత్తమ సేవలకు గాను వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ లకు 20 సేవా అవార్డులు లభించాయి జూలై నుండి ఫిబ్రవరి వరకు వైరా లయన్స్ క్లబ్ 350 పైగా కార్యక్రమాలు గ్రేట్ విజన్ క్లబ్ 120 కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి రీజియన్ త్రీ లోనే నెంబర్ వన్ క్లబ్బులుగా నిలిచింది క్యాలెండర్ ఈవెంట్స్ డయాబెటిస్ ఎన్విరాన్మెంట్ హంగర్ రిలీఫ్ ఉచిత మెగా వైద్య శిబిరం హరితహారం కంటి చికిత్సలు మొక్కలు నాటడం పేదలకు ఆర్థిక సాయం విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం రాయితీతో కుట్టు మిషన్లు విద్యార్థులకు లాప్టాప్ లు వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలతో పాటుగా ఉత్తమ క్లబ్లు గా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా పెనుగొండ ఉపేందర్ రావ్ వుంద్రు వరలక్ష్మి ఉత్తమ సెక్రటరీగా అబ్బూరి రమేష్ కొరకొప్పుల దివ్యఉత్తమ కోశాధికారిగా చింతలపూడి వెంకటేశ్వరరావులు అందుకున్నారు. ఆదివారం నిమిషాంబిక కళ్యాణ మండపంలో జరిగిన లగడపాటి రీజియన్ మీట్ లో రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు రాజ్యలక్ష్మి చేతుల మీదుగా ఈ అవార్డులను అందించారు. అనంతరం రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ రీజియన్ లో ఉన్న క్లబ్బులన్నీ మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాయని మెంబర్షిప్ గ్రోత్ లో వైరా లయన్స్ క్లబ్ తల్లాడ క్లబ్ ఖమ్మం మెయిన్ క్లబ్ లు కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు 8 నెలల కాలంలో చేసిన కార్యక్రమాలకు గాను రీజియన్ లో ఉన్న క్లబ్బులకు సేవా కార్యక్రమాలకు అవార్డు అందించా మని తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోని నెంబర్ వన్ స్థాయిలో ఉండాలని ఆయన క్లబ్ అధ్యక్షులకు సూచించారు పర్మినెంట్ ప్రాజెక్టులకు కృషి చేయాలని తెలిపారు. ఉత్తమ జోన్ చైర్మన్ లు గా డి పి సి రావు డాక్టర్ శ్రీధర్ గౌడ్. చలువాది నగేష్ లకు అవార్డు లను అందించారు. వైరా లయన్స్ క్లబ్బులకు జిల్లాలో రీజియన్ 3 లో ఉన్న క్లబ్బులకు అవార్డులు రావడం పట్ల గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరి మధుసూదన్ రావు జిల్లాల క్లబ్బులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ రీజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు. కొమ్మినేని శివప్రసాద్.కొమ్మినేని భారతి. రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత.వనమా విశ్వేశ్వరరావు. నూకల శ్రీనివాసరావు. ఏపూరి రాజారావు.పులి కృష్ణార్జునరావు.కొత్తా వెంకటేశ్వరరావు. రాయపూడి వెంకటేష్. నాళ్ళనాగేశ్వరరావు. నాగమల్లేశ్వరి. గద్దె నీరజ. డాక్టర్ కాపాచంద్రకళ. తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి తదితరులు అభినందనలు తెలియజేశారు.



# సంక్షేమ హాస్టల్స్ లో ఐరన్ బెడ్స్ నాణ్యతను జిల్లా కలెక్టర్





**ఖమ్మం,(సూర్య బ్యూరో):** జిల్లాలో ఎస్టి, ఎస్సి, బీసీ, సంక్షేమ హాస్టల్స్ లో చదివే విద్యార్థుల కోసం తయారు చేస్తున్న ఐరన్ బెడ్స్ నాణ్యతను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయ భవనం జిల్లా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు ఈ ఐరన్ బెడ్ లను తయారీ చేయిస్తున్నారు. ఇందుకు సంబంధించిన నమూనా బెడ్స్ నాణ్యత ప్రమాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.డి. సోషల్ వెల్ఫేర్ అధికారి కె. సత్యనారాయణ, బి. సి. వెల్ఫేర్ అధికారి జ్యోతి, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# వైరా మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు భారం తగ్గించాలి




**నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పూర్తి చేయాలి**

**ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి**

**సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన, మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ధర్నా**

**వైరా సూర్యమేజర్ న్యూస్ :** వైరా మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు భారం తగ్గించాలని, నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలని, ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని, తెల్ల రేషన్ కార్డులు లేని పేద మధ్య తరగతి కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు నుంచి ప్రదర్శన నిర్వహించి, మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ పరిధిలో లేని విధంగా వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నులు భారీగా పెంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదని అన్నారు. రెండు గదులు, రేకులు ఇంటికి వేలాది రూపాయలు వసూలు చేయడం, మున్సిపాలిటీ పాలకవర్గంతో చర్చ లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం భవన్ యాప్ ద్వారా ఇంటి పన్నులు నిర్ణయం చేయడం వలన అధిక భారం పడిన ప్రజలు వందలాదిమంది రోజు మునిసిపాలిటీ, చైర్మన్, కమీషనర్, అధికారులు దగ్గరకు వచ్చి విన్నవించినా మా చేతుల్లో లేదని పన్నులు వసూలు చేయడం సరికాదని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు భారం తగ్గించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా పోరాటంలో కలిసి రావాలని బొంతు రాంబాబు, కట్టా కృష్ణార్జునరావు ముళ్ళపాటి సీతారాములు పిలుపు నిచ్చారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో శాసనసభ ఎన్నికలు ముందు నిర్మాణం చేపట్టి మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉన్న రోడ్డు తోవ్వి కంకర రాళ్ళ పోయడం వల్ల ప్రజలు నడవలేని స్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ప్రకారం ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెల్ల రేషన్ కార్డ్ లేనివారికి కూడా వర్తింపజేయాలని కోరారు.

**ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నులు రివైజ్ చేస్తాం**

**వైరా మున్సిపాలిటీ కమీషనర్ వేణు హామీ**

వైరా మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన చేయడంతో విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ కమీషనర్ వేణు ధర్నా వద్దకు వచ్చి మున్సిపాలిటీ పాలక వర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ఇంటి పన్నులు రివైజ్ చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వర రావు, దారెల్లి పవిత్రా కుమారి, తడికమల్ల నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని దుర్గా ప్రసాద్, సిపిఎం వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, నాయకులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తిరన్న, తూము సుధాకర్, బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్ రావు, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తమరావు, గంటా ప్రసాద్, ఒర్సు సితరాములు, తోట కృష్ణవేణి, పాపగంటి రాంబాబు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, వడ్లమూడి మధు, చిత్తూరు మురళి, షేక్ నాగుల్ పాషా, మైఖేల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా నియోజకవర్గ కేంద్రంలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న వర్కర్స్ కు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వర్కర్లుగా పనిచేస్తున్న తమకు ఆరు నెలలుగా వేతనాలు అందటం లేదని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు గ్రామపంచాయతీలో నిధులు లేక జీతాలు ఇవ్వడం లేదని అన్నారు ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి పంచాయతీ కార్మికులకు వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

# ఎస్సై రామారావు చొరవతో ఆదివాసిగూడెంలో బోరు మరమ్మత్తు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి11)మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు అదివాసీగూడెంలో త్రాగునీటి బోరు చేడి పోయి అక్కడి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏండ్ల క్రితం వలస ఆదివాసీ గిరిజనుల కోసం ఐటీడీఏ హ్యాండ్ బోరును నిర్మించింది. ఆ బోరు చెడిపోయి నీటి కోసం అడవి లోని వాగుకు కిలోమీటరు దూరం వెళ్ళి చెలిమలలోని నీటిని తెచ్చుకోవల్సి వస్తుంది. తమ ఇబ్బందులను ఆదివాసీల అత్మబంధువు అయినా గత కారేపల్లి ఎస్సై ప్రస్తుతం ఖమ్మం రూరల్‌లో ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావు దృష్టికి అదివాసీ యువకులు తీసుకవెళ్లారు. వెంటనే స్పందించిన ఎస్సై పుష్పాల రామారావు అదివాసీగూడెంకు బోరు మెకానిక్‌ను పంపి బోరుకు అవసరమైన మెటిరియల్‌ను రూ. 15వేలను సొంత ఖర్చుతో తెప్పించి బోరు మరమ్మత్తులను చేయించారు. దీంతో అదివాసీల నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. తమ నీటి బాధను తప్పించిన ఎస్సై పుష్పాల రామారావుకు ఆదివాసి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాదపూర్వక కలిసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



**ఖమ్మం,(సూర్యమేజర్) :** దండోరా ఉద్యమంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన మాదిగ ఉద్యమ కారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రం ప్రకాష్ నగర్ కమిషనరేట్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ , జిల్లా అధికార ప్రతినిధి సక్కుర్తి కోటేశ్వరరావు మాదిగ , ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ , వైరా నియోజకవర్గ ఇన్చార్జి నంద్రు వెంకన్న మాదిగ , యువసేన జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ , మాదిగ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ , అధ్యక్షులు చెరుకుపల్లి చిన్న భద్రయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు



**కొరడా జులిపించిన వియం బంజర్ పోలీసులు**

**నాలుగు టిప్పర్లు స్వాధీనం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. అనధికారికంగా మట్టి తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని కందిమళ్ళవారి బంజర్ గ్రామ శివారు నుండి అక్రమంగా టిప్పర్లతో మట్టి అక్రమ తోలకాలు జరుపుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్లను స్టేషన్ కు తరలించి సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇటీవల పెనుబల్లి మండల పరిధిలో కొందరు వ్యక్తులు మాఫియాగా ఏర్పడి మట్టి దందా కొనసాగిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా టిప్పర్లతో అక్రమంగా మట్టి తోలకాలు చేపడుతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. మట్టి మాఫియా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

# ధరణి కి సంబందించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లా లో ధరణి కి సంబందించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరిత గత్తిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో తహసీల్దార్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియ పై సమీక్షించి తహసీల్దార్ లకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్.డి.ఓ. గణేష్, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు నాగేశ్వరావు, మదన్ గోపాల్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత పగడాల మంజుల ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 11)మణుగూరులో జరిగిన ప్రజాదీవెన సభకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిన టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పడగాల మంజుల కలిశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన సీఎం దృష్టికి సింగరేణి మండల సమస్యలను తీసుకవచ్చారు. సీఎంతో పాటు మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఉత్తమకుమార్‌రెడ్డి, కోమటి వెంకటరెడ్డి,భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలిశారు.మంత్రులకు శుభాకాంక్షలు తెల్పటంతో పాటు సీతారామ ప్రాజెక్టును సింగరేణి మండలానికి రప్పించటం,సాగునీరు, రహదారుల వంటి పలు సమస్యలను వారి దృష్టికి తీసకవచ్చి పరిష్కరించాలని కోరినట్లు పగడాల మంజుల తెలిపారు.

# సామరస్యమే సమాజానికి రక్షణ కవచం : పోలీస్ కమిషనర్





**ఖమ్మం సూర్య బ్యూరో :** సామరస్యమే సమాజానికి రక్షణ కవచం లాంటిదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా ఈరోజు పోలీస్ కమిషనర్ ముస్లిం మత పెద్దలతో సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వుందని పెర్కొన్నారు, అన్ని మతల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు, మన భారత దేశం బిన్నత్వంలో ఏకత్వన్ని చాటుత ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని, అదే స్పూర్తితో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు, శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అబివృద్ది జరుగుతుందని గ్రహించాలని అన్నారు. ముస్లిం సోదరీ సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని, ప్రార్ధనలు చేసే నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చిన స్పష్టంగా మత పెద్దలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. రంజాన్ మాసంలో చిన్న నుంచి పెద్దల వరకు దైవ నామస్మరణలో ఉంటారని, నెల రోజుల పాటు జరిగే ఈ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకుని రంజాన్ మాసంలో ముస్లిం మత పెద్దలతో మరియు పోలీసు కలిసి ఒక పీస్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ మాసంలో సాయంత్రం రోజా విడిచే సమయానికి ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు, వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు, పట్టణలలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అన్ని మతాల పండుగలను, ఇతర మతాల వారు గౌరవించి ప్రతి పండుగను సోదరభావంతో జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ జి. ప్రసాదరావు. ఎస్ బి ఏసీపి.ప్రసన్నకుమార్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అజిజ్ జామ మస్జీద్, ఎస్ డి షబ్బీర్ కుబా మస్జీద్ లో, ఎస్ డి మహబూబ్ అలీ అస్తబల్ మస్జీద్, హాఫిజ్ మన్నన్ హాలీమా ఖాటూన్, ఎస్ డి ఇస్మాయిల్ మోమినాన్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. కి ప్రతిష్టాత్మకమైన న్యాక్ ఏం గుర్తింపు






**ఖమ్మం (సూర్య బ్యూరో):** కళాశాలలకు జాతీయ స్థాయిలో ప్రమాణాలకు గుర్తింపుగా ఇచ్చే నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రీడేషన్ కౌన్సిల్ (న్యాక్) ఏ ం శ్రేణి ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజినీరింగ్ కళాశాల కు లభించిందని చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు. గతంలో ఉన్న బిం కంటే తమ కళాశాల మరిన్ని వసతులు, ప్రమాణాలను పాటించడంతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్స్, అత్యాధునిక ల్యాబ్స్ లైబ్రరీ ఏర్పాటు చేయడంతో ప్రతిష్టాత్మకమైన ఏం గ్రేడ్ ను సాధించగలిగామని తెలిపారు. ఖమ్మం నగరంలో ఏ ం గ్రేడ్ సాధించిన మొట్ట మొదటి ఇంజనీరింగ్ కళాశాల తమ యస్.బి.ఐ.టి. అవ్వడం గర్వకారణం అని కృష్ణ వెల్లడించారు.ఈమేరకు సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు అందించాల్సిన ప్రమాణాలలో, అధ్యాపకులు ఎంపికలో మరియు ఇతర సాంకేతిక విషయాలలో ఎక్కడా రాజీపడలేదని, తమ కృషికి తగినట్లుగా తమ కళాశాలకు న్యాక్ ఏ ం గుర్తింపును ఇవ్వడం ఆనందంగా ఉందని పేర్కోన్నారు.ఈ గుర్తింపుకు తగ్గట్లుగా తాము మరింత భాధ్యతతో ముందు ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, హెడ్స్ , డైరెక్టర్స్ అందరి కృషి వల్లే తమకు న్యాక్ గుర్తింపు వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాజ్కుమార్ తెలిపారు. ఇది సమిష్టి కృషి అని, వివిధ కమీటీలు వారి వారి భాధ్యతలను సక్రమంగా నిర్వహించడం ద్వారా తమకు ఈ గుర్తింపు వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా న్యాక్ అందించిన ఈ గుర్తింపు 5 సంవత్సరముల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తదనంతరం విద్యార్థులు, అధ్యాపకులకు యాజమాన్యం బోజనాలు ఏర్పాటు చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి లు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఉన్నతాధికారులైన నర్మదా పద్మావతి ఇతర మహిళా ఉద్యోగులందరినీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ డైరెక్టర్ దొండపాటి వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలు ఈ రోజున ప్రతి రంగంలో ముందుకు దూసుకెళ్తున్నారని మన బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళా ఉద్యోగులందరూ తమ తమ ఇండ్లలో అనేక రకమైన పనులు చేసుకుంటూ బ్యాంకింగ్ రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని, డిసిసిబి బ్యాంక్ నందు సుమారు ఎక్కువ భాగం( 60శాతం) మంది మహిళా ఉద్యోగులు డిసిసిబి బ్యాంక్ అభివృద్ధినకు ఎంతగానో కృషి చేస్తున్నారు,వారిని మనస్పూర్తిగా అభినందించి శు భాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో అబిద్ ఉర్ రహమాన్ బ్యాంక్ డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం , మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ, మోడీ బాగోతాలు బయటపెట్టాలి

**– సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలి .**
**– సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్.**






కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– మోడీ గుట్టు విప్పి, ఎస్బిఐ చేస్తున్న న్యాయధిక్కరణ వాదాన్ని తిప్పి కొట్టాలని మోడీకి అనుకూలంగా వివరిస్తున్న ఎస్బిఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్బిఐ ప్రధాన కార్యాలయం వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు దాని వివరాలు గోప్యత విషయంలో సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలు నిర్లక్ష్యాన్ని చేస్తూ ఎస్బిఐ తన తప్పులను కప్పిపుచ్చుకొని ప్రజలను మోసం చేసే పద్ధతిలో మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాంకులు తమ వద్ద ఉన్న ఎన్నికల బాండ్లు బహిరంగపరచాలని, బాండ్లు ఎవరెవరికి చెందాయో, ఎక్కడినుండి వచ్చాయో, ఏఏ పార్టీలకు ఇచ్చారో వ్యక్తుల వివరాలు వెబ్సైట్లో పెట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పద్ధతిలో కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ మళ్ళీ వాయిదా తీర్మానాలు కోరడం సభ్య సమాజాన్ని కించపరచడమే అని ఆయన విమర్శించారు. ప్రజల సొమ్మును యదేచ్ఛగా దోచుకుంటూ కార్పొరేట్ వ్యక్తులకు సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలు అప్పనంగా అమ్మే పద్ధతి మానుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఆయన కోరారు. పార్లమెంటు ఎన్నికల సమయం వస్తున్నందున జవాబుదారీతనంగా ఉండవలసిన ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు నేడు కేంద్ర ప్రభుత్వానికి దాసోహమై ప్రజా వ్యతిరేక విధానాలకు అనుకూలంగా వివరిస్తున్న బ్యాంకులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వాన్ని కాపాడే విధంగా వ్యవహరిస్తున్న బ్యాంకర్లను తక్షణమే కఠిన శిక్ష విధించి, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నవరపు కనకయ్య కోరారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను సైతం ఖాతరు చేయకుండా నిర్లక్ష్యాన్ని వహిస్తూ ఆదేశాలను ధిక్కరిస్తూ ఉన్న వ్యక్తులను, సంస్థలను గాని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, లక్ష్మీదేవిపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పరపల్లి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు డి వీరన్న,ఎస్ లక్ష్మి ,దారావత్ వెంకన్న, నందిపాటి రమేష్ ఎన్ఎస్ రాజు ,రాజారావు, కొత్తపల్లి రమేష్, బాబు వై వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రాములు, రఘు ,రమ, సంధ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం అందజేత



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో చందా శ్రీమన్నారాయణ, సంగీత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా పేద కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులు, బియ్యం అందచేయ్యటం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పల్లపోతు సాయిబాబా, జూలూరి ఆనంద్, గునిపాటి సుధాకర్, కొదుమూరి సురేష్, నరేంద్రుల ఋషికుమార్, దార రమేష్, బొడ్ల అమర్, కంభంపాటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ క్లైయిమ్స్ పై ఉద్యోగులకు శిక్షణా

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లైయిమ్స్‌ను సి–డాక్ సంస్థ అభివృద్ధి చేసిన పోర్టల్‌లో ఆన్లైన్ ద్వారా సమర్పించుటకు కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియా ల సిఎంపిఎఫ్ సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు కొత్తగూడెం ఇల్లందు క్లబ్‌లో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి ఆధ్వర్యంలో సోమవారం శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరి విచ్చేసి ఆన్లైన్‌లో సిఎంపిఎఫ్ ఏవిధంగా సబ్మిట్ చేయాలో కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల,ఉద్యోగుల సిఎంపిఎఫ్ క్లైయిమ్స్‌ను త్వరగతిన సెటిల్ చేయుటకు కోల్ ఇండియా అనుబంధ సంస్థల అన్నింటిలో సి–డాక్ సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన పోర్టల్ లో ప్రతి ఉద్యోగి వివరాలను నమోదు చేసామని తెలిపారు. దీని ద్వారా ఉద్యోగి పదవీ విరమణ పొందిన అనంతరం ఏ విధముగా క్లైయిమ్స్ ను ఆన్లైన్ ద్వారా ఏ విధముగా సమర్పించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో వివరంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా సీఎం పిఎఫ్ సెటిల్మెంటులు త్వరగా చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీఎంపీఎఫ్ కు సంబంధించిన అన్ని అంశాలను అధికారులు, ఉద్యోగులు కూలంకషంగా నేర్చుకొని సంబంధించిన సెటిల్మెంట్లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్,పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) ఈఈ,సిఎస్ఆర్ కవితా నాయుడు, సిఎంపిఎఫ్ఓ ఆసిస్టెంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, ఏజిఎం(పర్సనల్)బెనెడిక్ట్ నికోలస్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సిఎంపిఎఫ్ అధికారులు బిఎల్ వెంకటేశ్వర్లు, కే.సీతారామ రావు, శాప్, కార్పొరేట్ ఏఈపిఏటిబి డిపార్ట్మెంట్ సిబ్బంది, కొత్తగూడెం రీజియన్ అధికారులు,సిబ్బంది, ఫైనాన్స్ విభాగ అధికారులు, వెల్ఫేర్ ఇంచార్జ్ పిఏ పి.ప్రభాకర్, సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**–ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సోమవారం కలిశారు. ఈ క్రమంలో జి.ఎం తో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు,గౌతమ్ పూర్ లోని కమ్యూనిటీ హాల్ ను గత ఆరు నెలల క్రితం(రెన్యూవేషన్) పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఫాల్ సీలింగ్, టైల్స్, ఫ్లోర్, ఏసికి సంబంధించిన వైరింగ్ పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని, ఏ.సీ లు మాత్రం ఏర్పాటు చేయలేదని జీఎంకు తెలిపారు. రాబోయే రోజులలో వేసవి కాలంలో ఉద్యోగుల కుటుంబ సభ్యులు,శుభకార్యాలకు, పెళ్లి ,రిసెప్షన్లకు ఇబ్బంది కలగకుండా ఏ.సీ సౌకర్యం త్వరగా కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జీఎం ఎస్.ఓ టు.జి.ఎం, కోటిరెడ్డికు ఆదేశాలు ఇవ్వడంతో వారు త్వరలోనే ఏసీ,లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.



# బి.జే.పి. ఓటమే లక్ష్యంగా మాదిగలు పనిచేయాలి

**– కర్ణాటక ఎం.పి.సంపత్‌కుమార్ హెగ్డే వాఖ్యలపై ఖండన**
**– మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – కర్ణాటక బి.జే.పి. సంపత్ కుమార్ హెగ్డే భారత రాజ్యాంగంపై చేసిన అనుచిత వాఖ్యలకు నైతిక బాధ్యత వహిస్తూ, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు డిమాండ్ చేశారు. సోమవారం విలేఖర్లతో చరవాణిలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బి.జే.పి. ఓటమి లక్ష్యంగా పనిచేయాలని యస్.సి., యస్.టి., బి.సి., మైనార్టీల నాయకులను కోరారు. ఇలా గర్వంగా మాట్లాడిన చాలా మంది కాలగర్భంలో కలిసిన చరిత్ర మరవకూదని బి.జే.పి.పార్టీని హెచ్చరించారు. బి.జే.పి.పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే హెగ్డేని పార్టీ నుంచి బహిష్కరణ చేయాలని ఆ పార్టీ కేంద్రకమిటీ సభ్యులను కోరినారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ భారతదేశానికి అందించిన భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేసిన తరువాతనే, ఏ రాజకీయపార్టీ అయిన భారత రాజ్యాంగంపై మాట్లాడాలని కోరారు.

## సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు









కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రుద్రంపూర్ లోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు, కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు జి మధురవాణి షాలేంరాజు హాజరు కావడం జరిగింది. విశిష్ట అతిథులుగా ప్రిన్సిపుల్ సీనియర్ సివిల్ జడ్జి అండ్ సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ జి భానుమతి, మాతా శిశు హాస్పిటల్ ఎమ్.ఎస్ అబ్స్టెట్రిక్స్ గైనకాలజీ డాక్టర్ రేపాక సాత్విక హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, కష్టపడి చదివిఉన్నత స్థాయిలను చేరుకోవాలన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారన్నారు. ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని, మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అలాగే ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే సుఖసంతోషాలు వర్ధిల్లుతాయన్నారు. ఈ సంవత్సరం కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ "మహిళల్లో పెట్టుబడి పెట్టండి..పురోగతిని వేగవంతం చేయండి"గా ఇవ్వడం జరిగిందని, మహిళలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించడంపై దృష్టి సారించి లింగ సమానత్వం, మహిళల హక్కుల కోసం గొప్ప ప్రాముఖ్యతలను కలిగి ఉండాలని, అన్ని రంగాలలో వారి హక్కులను గురించి అవగాహన పెంచుకోవాలని, అలాగే ఆర్థిక అసమర్థతను ఎదుర్కొనడమే లక్ష్యంగా ఉండాలన్నారు. మహిళ తన జీవితాన్ని కూతురుగా, భార్యగా తల్లిగా మరియు మంచి బంధువు గా సమాజంలో తన ధర్మాన్ని నెరవేర్చి కుటుంబా నికి నిర్విరామంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ మహిళలుగా జి.భానుమతి డాక్టర్ రేపాక. సాత్విక, గౌతంపుర్ వాసి రత్నమ్మ లను సన్మానించడం జరిగింది. అనంతరం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన వీక్షకులను అలరించడం జరిగింది. ఆ తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి ఎం జీవీ కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ బి శివ కేశవరావు, డిజిఎం (ఇఈడి) ఎన్. యోహాన్, డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవా సెక్రటరీలు అనిత, భూలక్ష్మి, ఆదిలక్ష్మి, మాధవి, ఎంపీటీసీ సభ్యులు ఆర్తి మక్కాడ్, నాగమణి, ఫాతిమా రజాక్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిఎం(పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిధిగా కన్వీనర్ జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.బసవయ్య, విశిష్ట అతిధులుగా వై.సరస్వతి బసవయ్య, సీతాప్రసాద్‌లు పాల్గొని మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని, కుటుంబ యజమాని తన విధి సక్రమముగా నిర్వహించటములో మహిళలు కృత నిశ్చయముతో అలుపెరుగక పనిచేయాలని కోరారు. సమాజంలో ఆడవాళ్లు ధైర్య సాహసాలతో విపత్తులను ఎదుర్కోవాలని, మహిళా సాధికారతకు కృషి చేయాలని, స్త్రీ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని అభివర్ణించారు. సృష్టిలో ఆడ మగ వారి వారి విధులకు తగ్గట్టుగా సమానత్వం కలిగి మహిళామణులు అన్ని రంగాలలో రాణించాలని, సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు. విశిష్ట అతిధులైన రిటైర్డ్ ప్రధానోపాధ్యురాలు వై.సరస్వతి బసవయ్య, ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారిణి సీతాప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియా మహిళా ఉద్యోగినులకు, కాంట్రాక్టు ఉద్యోగినులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలోజిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ కవితా నాయుడు, వై.సరస్వతి బసవయ్య, జి.సీతాప్రసాద్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, ఉమెన్స్ డే ఆర్గనైజర్స్ పి.కిరణ్మయి, బి. సుమలత, డి.శారద, కే.రమ, ఏ.విజయ కుమారి, జిబి. అరుణకుమారి, కే.శైలజ, ఎన్.ఉష, బి.మౌనిక, ఏ.అరుణకుమారి, కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# సింగరేణిలో త్వరితగతిన నోటిఫికేషన్ విడుదల

**– ప్రత్యక్ష నియామకాలపై సమీక్షించిన సి అండ్ ఎండి ఎన్.బలరామ్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణిలో ప్రత్యక్ష నియామకాల పద్దతిలో పోస్టులను భర్తీ చేయుటకు త్వరితగతిన నోటిఫికేషన్ విడుదల చేయాలని సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో సిఎండి మాట్లాడారు. గత నెలలో సింగరేణి సంస్థలో మొత్తం 321 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి తేదీ : 22.02.2024 ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 నోటిఫికేషన్, సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫి కేషన్‌లపై సింగరేణి డైరక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, డైరక్టర్ (ఈ & ఎం) డి.సత్యనారాయణరావు, డైరక్టర్ (పి&పి) జి.వేంకటేశ్వరరెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కే.బసవయ్యతో చర్చించారు. ఈ సంధర్భముగా సింగరేణి సంస్థ నందు ఇవ్వవలసిన 279 పోస్టులను ప్రత్యక్ష నియామకాల (ఎక్స్టర్నల్) ద్వారా, 1073 పోస్టులను అంతర్గత పోస్టుల (ఇంటర్నల్) నోటిఫికేషన్ పై ఆయా విభాగాల వారీగా సంబంధిత అధికారులతో వివరముగా చర్చించి త్వరితగతిన నోటిఫికేషన్ విడుదల చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంతరావు, జిఎం (ఎంఎస్) టి.సురేశ్‌బాబు, రిక్రూట్ మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి సింగరేణి కృషి

**–జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – జనాభాలో సగమై ఉన్న మహిళలకు తగిన ప్రాధాన్యతనిస్తే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి కాలరీస్ కంపెనీ మహిళల ఆర్థికాభివృద్ధికి, సాంఘిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ఆయన ప్రసంగించారు. సింగరేణిలో మహిళల ఆర్థిక స్వావలంభన కోసం సింగరేణి సేవాసమితి ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక వృత్తి శిక్షణలను ఉచితంగా అందించామని, దాదాపు 15 వేల మంది ఈ శిక్షణ లు పొందారని, అనేకమంది స్వయం ఉపాధి బాట పట్టారన్నారు. పోలీసు రిక్రూట్మెంట్ లో కూడా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో సింగరేణి ప్రాంతం నుంచి అనేకమంది పోలీసు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు. అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి.రాజశేఖర్ రావు మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి, సింగరేణిలో మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు గురించి వివరించారు. సింగరేణి ఉద్యోగి ప్రజాకవి జయరాజ్ ఈ సందర్భంగా మహిళా శక్తి పై పాటలతో ఉత్తేజ పూరితంగావివరించారు. షర్మిల మోజెస్, లక్ష్మీ ప్రియ సమాజాభివృద్ధిలో మహిళలపాత్ర పై ప్రసంగించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లో పనిచేస్తున్న మహిళలకు వివిధ క్రీడా, సాంస్కృతిక విభాగాలలో పోటీలు నిర్వహించగా సేవ నాయకురాలు స్వరూప దేవేందర్ ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.



## ప్రజాపాలన డెస్క్ కు పోటేత్తుతున్న దరఖాస్తులు

**రోజుకు 200 నుంచి 300 వరకు మండల పరిషత్ కు వస్తున్న వైనం**

**సర్వర్ బీజీ తో జాప్యం.... అవస్థలు పడుతున్న ప్రజలు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పొటేత్తుతున్నారు. గృహలక్ష్మి,గ్యాస్ పథకంలో లబ్ధి కోసం గతంలో చేసుకున్న దరఖాస్తులు వివిధ పలు కారణాల వలన పథకం వర్తించకపోవటంతో హెల్ప్ డెస్క్ ఆశ్రయిస్తున్నారు.విద్యుత్ జీరో బిల్లు కొంతమంది రాకపోవటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కారణాలు తెలుసుకునేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రం కు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.రోజుకు 250 నుంచి 300 వరకు వివిధ గ్రామాల నుంచి దరఖాస్తులతో మండల పరిషత్ కార్యాలయం వరకు వస్తున్నారు.కాగా రెండు కంప్యూటర్ ల ద్వారా పనులు చేస్తున్నప్పటికీ సర్వర్ బీజీ కావటంతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. క్యూలో అవస్థలు పడుతున్నారు. ఇది గమనించిన ఎంపీడీవో ఎం ఎర్రయ్య మహిళలకు ప్రత్యేక కేంద్రమును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వారి క్యూలు నిలబడకుండా ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేశారు. ఈ సెల్ఫీ డీఈవో ఎర్రయ్య మాట్లాడుతూ... హెల్ప్ డెస్క్ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ప్రజలు ఆందోళన చందనవసరం లేదని అన్నారు. సర్వర్ బిజీ వలన కొంత జాప్యం జరుగుతుందని అన్నారు. అయినప్పటికీ 2 కేంద్రాలతో వేదవంతంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## ముగిసిన కోటిలింగాల జాతర



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి11) మండలంలోని పోలంపల్లి పంచాయతీలో తల కోటిలింగాల దేవస్థానం మూడు రోజులపాటు జాతర-ముచ్చటైన కోటిలింగాల జాతర ముగిసింది.ఆలయ చైర్మన్ చీమల కృష్ణయ్య ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు.కోటిలింగాల జాతర మొత్తం ఆదాయం మూడు లక్షల ఐదువేల రూపాయలు వచ్చాయి.వీటిలో కానుకల ద్వారా వచ్చిన హుండీ ఆదాయం1,26,000/-రాగా,టికెట్లు,దుకాణాలు,ఇతర ఆదాయాలు కలిపి1,79,000/-రూపాయలు వచ్చాయి.జాతరకు సంబంధించి మొత్తం 2,19,000/-రూపాయలు ఖర్చయ్యాయి.జాతర ద్వారా ఆలయానికి 86 వేల రూపాయల ఆదాయం సమకూరింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చీమల కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లకు భక్తులందరూ సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో జమాళ్ళపల్లి నుంచి కోటిలింగాలు వరకు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపడితే జాతరతో పాటు మిగిలిన సమయాలలో సైతం రైతులకు ఈ ప్రాంత ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ఈ దిశగా ప్రజాప్రతినిధులు ఆలోచించాలని కోరారు.భవిష్యత్తులో సైతం ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తన శక్తివంచ లేకుండా కృషి చేస్తానన్నారు.కొటిలింగాల,జాతర విజయవంతంగా జరిగేందుకు కృషిచేసిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రజలకు ప్రతి ఒక్క అధికారులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ష మోహన్, ఈసం వెంకటేశ్వర్లు,చీమల కృష్ణ,కల్తి బాబు,ఈసాల రాంబాబు,చీమల వీరస్వామి,సురబాక కృష్ణ,పొదెం సంపత్,పొదెం సాయి,సురాబాక రాము,ఈసం సురేష్, పూణెం శివరాం,పోలంపల్లి గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంత వేలంపాట వాయిదా



**పాటదారులు పాటపాడేందుకు ముందుకు రాకపోవడంతో వాయిదా వేసిన అధికారులు**

**మద్దతు ధర ఎక్కువైందని వాపోయిన పాటదారులు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పండితాపురం గ్రామంలోని కృష్ణప్రసాద్ పశువుల సంత ప్రాంగణంలో సోమవారం కామేపల్లి ఎంపీడీఓ జి. రవీందర్ అధ్యక్షతన పశువుల సంత వేలంపాటను ప్రారంభించారు. ఈ పాట పాడుటకు డబ్బులు డిపాజిట్ చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన బాణోత్ నర్సింహనాయక్, బోడా శ్రీను, భూక్యా వీరన్న, బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన ధరావత్ నాగేశ్వరరావులు పాటలో పాల్గొన్నారు. అయితే గత సంవత్సరం ధరావత్ నాగేశ్వరరావు రూ.2,39,50,000/- లకు వేలం పాట పాడి సంతను దక్కించుకున్నారు. ఈ ఏడాది వేలంపాట మద్దతు ధరను రూ.2,40,11,840/- లుగా ఉన్నతాధికారులు నిర్ణయించడం తో వేలం పాటను ప్రారంభించారు. కాగా దారావత్తు సొమ్ము చెల్లించిన పాటదారులు పాట పాడేందుకు ముందుకు రాలేదు. మద్దతు ధర ఎక్కువ గా నిర్ణయించడం తో తమకు పాట పాడితే నష్టం వస్తుందని వాపోయారు. వెంటనే మద్దతు ధర తగ్గించాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారులు సొంత వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా గ్రామంలో ఇటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా కారేపల్లి సిఐ బి. తిరుపతి రెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపిఓ కె.ప్రభాకర్, కల్లూరు డిపిఓ కె.ప్రభాకర్ రావు, ఎంపీఓ లు జి వి ఎస్ సత్యనారాయణ, పి.రాజారావు, కె.శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గూగులోత్ నెహ్రూ, పెండ్ర అనిల్ కుమార్, రవికుమార్, నీరును నరేష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ లింక్ రోడ్లకు మహర్దశ

**సిమెంటు రోడ్లకు భూమిపూజ**



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 11 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సహకారంతో 10 లక్షల రూపాయలతో కోడూరి సంగయ్య ఇంటి నుండి తాళ్లూరి నాగరాజు ఇంటి వరకు గుంటి శ్రీను ఇంటి నుండి డబల్ బెడ్ రూమ్ వరకు సిసి రోడ్డు నుండి మద్దాల బ్రహ్మయ్య ఇంటి వరకు సిసి రోడ్డు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, రేగులచలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం, బోడెపూడి రాజా, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, మాదంశెట్టి హనుమంతరావు, చెరుకూరి ముత్తయ్య, రాంప్రసాద్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి కృష్ణారావు, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, తోట నాగయ్య, బలుసుపాటి శేషయ్య, బలుసు పాటి నాగేశ్వరరావు, ఏసు, అయోధ్య, తోట పెంటయ్య, హనుమంతరావు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## వెలనాటి అప్పయ్యకు నివాళులర్పించిన వివిధ పార్టీ శ్రేణులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** పెద్దగోపతి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెలనాటి.అప్పయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విదితమే.సోమవారం నిర్వహించిన ఆయన దశ దిన కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై అప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంభం సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించైనా వారిలో టిడిపి పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు డా. రామనాథం, వైరా నియోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ బాణోత్.మదన్ లాల్, కొండబాల. వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కూరపాటి.వెంకటేశ్వర్లు, భాగం.హేమంతు రావు, పోటు.ప్రసాద్, కాంగ్రెస్,టిడిపి పార్టీ అధ్యక్షులు వడ్డే.నారాయణ, తాత.సుధాకర్, ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీను,వైరా మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మ.రోశయ్య, జొన్నలగడ్డ.శ్రీను, బొంతు.రాంబాబు, కిలారు.కిరణ్, తాళ్లపల్లి. కృష్ణ, వెంకటేశ్వర్లు, కుటుంబరావు, సామినేని.నరసయ్య, ఆమాద్మీ పార్టీ నియోజకవర్గ నాయకులు స్వర్ణ.సుబ్బారావు,న్యూడెమోక్రసీ నాయకులు ఏస్సే.ఖాసీం, కేతినేని.హరీష్, అప్పారావు, చిట్టిబాబు, చలపతి ,భాస్కర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

***కింటా మిర్చి 30 వేల రూపాయలకు కొనుగోలు చేయాలి..***



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 11)సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లాల పిలుపుమేరకు ఈనెల 6 నుండి 14 వరకు జరిగే నిరసన ఆందోళనలో కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీ గోవింద తండ గ్రామంలో మిర్చి రైతుల కూలీలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ.. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఎంఎస్ పి కనీస మద్దతు ధర చట్టం ప్రభుత్వం అమలు చేయాలని కింటా మిర్చికి 30 వేల రూపాయలు ఇవ్వాలని ఖమ్మం మిర్చి మార్కెట్ లో మధ్య దళారీల దోపిడి అధిక కమిషన్ వడ్డీ వ్యాపారం అరికట్టాలని రైతులకు మార్కెట్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని స్వామినాథన్ సిఫారసులను సీటు టు ప్లస్ ఫిఫ్టీ అమలు కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 14న ఖమ్మంలో జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో రైతు కూలీలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి వీరు బానోత్ రత్న బానోత్ శాంతి సుజాత బి కవిత దివ్య మహేష్ అరుణ్ జ్యోతి బీజాక్షి రైతు కూలీలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలి





## ఎస్బిఐ ఎదుట సిపిఎం నాయకుల ధర్నా

## ఎస్బిఐ మేనేజర్ కు వినతి పత్రం అందజేత

**నేలకొండపల్లిహసూర్య మేజర్ న్యూస్ :** ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను ఎస్బిఐ అధికారులు తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఎస్బిఐ ఎదుట సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.తొలిత స్థానిక సిపిఐ ఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ వరం నుండి ప్రదర్శనగా బయలుదేరి ఎస్బిఐ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ విరుద్ధంగా చేస్తున్న ఎన్నికల బాండ్ల విధానాన్ని రద్దు చేయాలని గతంలోనే సిపిఐ(ఎం) డిమాండ్ చేసిందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో ప్రభుత్వం ఎస్బిఐ అధికారులు పరస్పర సహకారం వల్లే వివరాలు బహిర్గతం చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకి భిన్నంగా ఎస్బిఐ అధికారులు వ్యవహరించడం సరైంది కాదన్నారు.వివరాలు బహిర్గతం చేయడానికి మూడు వారాల గడువు ఇచ్చిన ఎస్బిఐ అధికారులు జూన్ వరకు మరింత గడువు కావాలని కోరడం వెనుక ప్రధాని మోడీ కుట్ర దాగి ఉందన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ బాగోతం బట్టబయలు అవుతుందనే ఆలోచనతో ఎన్నికల కమిషన్కు బాండ్ల వివరాలను వెల్లడించకుండా ఇంకా గడువు కావాలని కోరుతున్నారన్నారు. దేశంలో అంబానీ,ఆదాని, ప్రధాని మోడీ అమిత్షాల జోడి దేశాన్ని టోకుగా అమ్మేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బిజెపి తిరిగి అధికారం చేపడితే దేశాన్ని అధోగతి పాలు చేస్తారని ఈ విషయాన్ని ప్రజలు గమనించి వారి కుట్రలను కొట్టాలని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయడంలో జాప్యం చేస్తున్న ఎస్బిఐ చైర్మన్ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎస్బిఐ మేనేజర్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న,మారుతి కొండలరావు,మందడపు మురళీకృష్ణ,దేగల వెంకటేశ్వరరావు,సామల మల్లికార్జునరావు, మల్లేశ్వరరావు,మున్నంగి లక్ష్మి పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా మందిరములో మొదటి వార్షికోత్సవ వేడుక



## భక్తిశ్రద్ధలతో సాయిబాబాని వేడుకుంటే అన్ని కలుగజేస్తాడు

## రాష్ట్ర బిజెపి నాయకులు తాండూరి వినోద్ రావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోటాపురం గ్రామంలో నిర్మించిన షిరిడి సాయిబాబా మందిరం మొదటి వార్షికోత్సవ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి రాష్ట్ర నాయకుడు తాండూర్ వినోద్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సాయిబాబాను వేడుకుంటే సమస్తమును దయచేస్తాడని వెల్లడించారు.ప్రతిరోజు ఆయన సన్నిధికి చేరుకొని వేడుకుంటే సమస్తమును దయచేస్తాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, నాయకులు పెద్దలు ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అనంతారంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ప్రముఖులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం కొణిజర్ల మండలంలోని అనంతారం గ్రామంలో అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు.గ్రామంలో పెద్దల,యూత్ సహకారాలతో ఏర్పాటు చేసిన విగ్రఆవిష్కరణ కార్యక్రమంలో ఇదే గ్రామానికి చెందిన ప్రొఫెసర్ వినుకొండ తిరుమల్ రావు రిబ్బన్ కటింగ్ చేయగా,డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహావిష్కరణన్నీ మాల మహానాడు రాష్ట్ర నేత ఖమ్మం జిల్లా ప్రముఖులు గుద్దేటి. వీరభద్రం,హైకోర్టు న్యాయవాది పల్ల రాజశేఖర్,అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవికుమార్,నెల్లూరు కోటేశ్వరరావు చేతుల మీదగా విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు.అనంతరందుంపల ప్రకాశం అధ్యక్షతన జరిగిన సభలో ప్రొఫెసర్ తిరుమల్ రావు మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క త్యాగాలను వారి ఆశయాలను క్షుణ్ణంగా వివరించారు. గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్నో త్యాగాలను చేసి బడుగు బలహీన వర్గాల తో పాటు అన్నివర్గాల ప్రజల కోసం తమ కుటుంబాన్ని జీవితాన్ని ప్రాణంగా పెట్టి సమ సమాజం బాగుండాలని పరితపించి ఈ సమాజ హితం కోసం పాటుపడిన గొప్ప మహినీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులను పొందే విధంగా అస్పృశ్యత అంటరానితనం అనేకమైనటువంటి విధానాలకు వ్యతిరేకంగా వారు చేసినటువంటి పోరాట పట్టిన త్యాగం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడు తమభార్యా పిల్లలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న చివరకు అనారోగ్యంతో అల్లాడిపోతున్న తమ కుటుంబం కంటే ఈ సమాజం ముఖ్యమని చెప్పి వారు చేసిన త్యాగం వందేళ్లు గడుస్తున్న నేటికీ మన స్మరించుకునే విధంగా రాసిన రాజ్యాంగ సపూర్తిని తీసుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు.లింగాల.రవి,కొటేశ్వరావు మాట్లాడుతూ మారుమూల గ్రాంలో విద్యాలయం పక్కన ఏర్పాటు చేయటం అభినందనీయమని విగ్ర ఏర్పాటుకు కృషి చేసిన పెద్దలకు,యూత్ సబ్యులకు,దుంపల. ప్రకాశం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జానపద గాయకుడు కాల్వకట్ట జాన్,పాగి వెంకన్న బృందం ఆలపించినటువంటి మహనీయుని యొక్క గీతాలు సభకు వచ్చినటువంటి ప్రజలను ఆకర్షింప చేశాయి. తొలత మహనీయుని యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ప్రముఖులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్టు వెంకటేశ్వర్లు జమ్మి జైపాల్ దాసరి శ్రీను,పేతురు,దునుకు వేలాద్రి, కరాటే వేణు దుంపల కిషోర్, తప్పేటి భాస్కర్, బైరం బాలరాజుఆనందరావుమీసాలనాగ సైదులుగ్రామ పెద్దలు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి - సీపీయం





## ఎస్ బి ఐ కార్యాలయం వద్ద ధర్నా

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలని సుప్రీంహోకోర్టు ఇచ్చిన తీర్పును ఎస్బిఐ గౌరవించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం విఎం బంజర్ ఎస్బిఐ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల నిధులు చట్ట విరుద్ధంగా ఎస్బిఐ బాండ్ల పేరుతో పోగు చేసిందని వాటి వివరాలను వెల్లడించడానికి ఎస్బిఐవత్తాసు పలకడం దురదృష్టకరమన్నారు. రాజ్యాంగ వ్యవస్థలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చలాయిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుందన్నారు. కులాల మతాల మధ్య విభేదాలను రెచ్చగొడుతూ రైతులు మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపి పెట్టుబడిదారులతో మోడీ ప్రభుత్వం అంటగాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




**ఏన్కూరుసూర్య మేజర్ న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ కమిటీ లో పనిచేస్తున్న హమాలీల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మంకెన కృష్ణ అన్నారు. సోమవారం నాడు ఏన్కూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మంకెన కృష్ణ మాట్లాడుతూ మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు భోజనం చేయడానికి షెడ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలందరికీ లైసెన్స్ ఇవ్వాలని, గత ప్రభుత్వం హమాలి పిల్లలకు చదువుకి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణ అమలు చేయాలని, మార్కెట్ కమిటీ నిధుల నుంచి హమాలీలకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా సంవత్సరం కూడా ప్రతి ఒక్కరికి లైసెన్స్ తో పాటు రెండు జతలు బట్టలు ఇవ్వాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు రామారావు, వెంకన్న,రమేష్, నాగరాజు, సురేష్, కృష్ణ, నరసింహారావు, నరేష్ తదితరులు హమాలీలు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





ఖమ్మం (సూర్య బ్యూరో): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐద్వ నాయకురాలు ఎస్.కే.బేగం ఆధ్వర్యంలో 1టౌన్ 18వ డివిజన్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా ఐద్వ జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, స్థానిక 18 వ డివిజన్ కార్పొరేటర్ మందాదపు లక్ష్మి, ఉపాధ్యారాలు పద్మవతి, ఉష శ్రీ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఇక్కడ జరుపుకోవడం సంతోషం గా ఉందని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని మొగవారితో సమానం గా ఇంకా ముందు ఉండాలని కోరారు కానీ ఇంకా కొంత మంది మహిళలలను ఎదగకుండా చూస్తున్నారని అన్నారు. తర్వాత మహిళా అందరు కలిసి ఆహ్లాదకర వాతావరణం లో క్రీడా పోటీలు నిర్వహించారు.పోటీలో పాల్గొని గెలుపొందిన వారికీ బహుమతులు ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిధిగా వచ్చిన వారిని సన్మానించుకొన్నారు.ఈ కార్యక్రమం లో ఆసియా, సఫియా,సరోజని,విజయ, ఆర్ సరోజని , రజిత, లక్ష్మి, లత తదితర మహిళామణులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో చౌటపల్లి రైతుల సమస్య పరిష్కారం



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మంత్రి పొంగులేటి మాటిచ్చారంటే ఆ పని పూర్తవ్వాల్సిందే. అందుకు మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఘటన ఓ ఉదాహరణ. రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచార%శీ%లో భాగంగా రైతులు నిత్యం పొలాలకు వెళ్ళే రహదారి ముళ్ళ కంపలతో కమ్ముకొని గుంతలమయం కాగా, గత ప్రభుత్వం లో ఏన్నోసార్లు ఎంతోమంది నాయకులకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయింది .. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలక్షన్ ప్రచారా భాగా%శీ%లో స్థానికులు కలిసి చెరువు కట్టా వరకు సీసీరోడ్ కావాలని కోరగా,దీంతో వారు స్పందించి పాలేరు ఎమ్మెల్యే గా గెలిచినా సందర్భంగా 16 లక్షల రూపాయలు మంజూరు చేయించి చౌటపల్లి ఆర్అండ్ బి,రోడ్ నుండి చౌటపల్లి చెరువు కట్ట వరకు సిసిరోడ్ శాంక్షన్ చేశారు ఆదివారం ఆ పనిని పొక్లెయిన్ ద్వారా ప్రారంభించడం జరిగింది. గుంతలు ఉన్న రోడ్ ను మట్టి తో పూడ్చి చుట్టూ ఉన్న ముళ్ల క%శీ%చెను తొలగించే పనులు ప్రారంభించారు. దీంతో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించిందని ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ కందాల రవి, పెద్దిరెడ్డి, నందిపాటి ఉప్పయ్య ,ముక్కా కృష్ణ,గుమ్మాడెల్లి రాజు,గండు రామన్న, తురక కాషయ్యా గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి పొంగులేటికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టీఆర్ కు "భారత రత్న" ప్రకటించాలి

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ**



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని కోరారు. ఈ మేరకు ఎంపీ నామ మోడీకి ప్రత్యేకించి లేఖ రాశారు.ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ ప్రధానం చేయడమే మనం ఆయనకు అర్పించే సముచితమైన నివాళి అని అన్నారు. ఆయనకు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని పేర్కొన్నారు. భారతీయ సినిమా రంగం తో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని ఈ లేఖ ద్వారా ప్రతిపాదిస్తున్నానని నామ పేర్కొన్నారు. 15" లోక్‌సభలో పార్లమెంట్ హౌస్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనలో తానే ప్రత్యేక చొరవ తీసుకున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున నాయకులు హాజరయ్యారని తెలిపారు. బహుముఖ నటుడిగా, చైతన్యవంతమైన రాజకీయ నేతగా ఎన్టీఆర్ చరిత్ర అసమానమైనదన్నారు.. వెండితెరపై అతని ప్రభావం లక్షలాది మంది భారతీయులకు తరతరాలుగా ఆనందాన్ని, స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తన సినీ విజయాలతో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశి%శీ%చి, తన డైనమిక్ రాజకీయలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గణనీయమైన మార్పును తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆయన దార్శనిక నాయకత్వం , ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో సామాజిక చైతన్యంపై చిరస్థాయిగా ముద్ర వేశారన్నారు. అందుకే భారతరత్నకు ఆయన పేరును సిఫారసు చేయడానికి అర్హుడని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ అంకితభావంతో సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని, సాధికారతలో మహిళల హక్కులు, ప్రజాస్వామ్య సూత్రాల పట్ల తిరుగులేని నిబద్ధత, సమాజం, దేశం పట్ల ఆయన చేసిన సేవలకు, నిబద్ధతకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని అన్నారు. ఎన్టీఆర్‌కి ఈ ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని అందించడం ద్వారా, ప్రజా జీవితంలోని అన్ని రంగాలలో శ్రేష్ఠతను, నాయకత్వాన్ని గుర్తించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటించడమే కాకుండా ఆయనకు నివాళుల ర్పిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక చొరవ తీసుకుని, పార్లమెంటు ద్వారా ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డును ప్రదానం చేయడం ద్వారా మన దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఎన్నికల బాండ్ల రద్దుకు బీజేపీ కొత్త నాటకం: సిపిఎం

**సుప్రీంకోర్టు తీర్పు బిజెపికి, ఎస్బిఐ కి చెంపపెట్టు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు విఘాతం కల్గించడానికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) ద్వారా బీజేపీ ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతోందని సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు విమర్శించారు. ఎన్నికల బాండ్లపై బిజెపి, ఎస్బిఐ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల ఎస్బిఐ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాజాగా సోమవారం సుప్రీంకోర్టు తీర్పు బిజెపికి ఎస్బిఐకి చెంప చెల్లు మనిపించేలా ఉందన్నారు. ఈనెల 12వ తేదీ కల్లా వివరాలు వెల్లడించాలని ఆదేశించిందన్నారు. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లు ఎవరెవరు కొన్నారు..ఎవరికి ఇచ్చారు అనే అంశాలతో పూర్తి వివరాలను మార్చి 6లోగా ఎన్నికల సంఘానికి నివేదించాలని, ఎన్నికల సంఘం మార్చి 13 కల్లా వాటిని ప్రచురించాలని ఫిబ్రవరి 14న ఆదేశించిందన్నారు. అయితే ఈ గడువు బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో గత సోమవారం మరింత గడువు కావాలంటూ ఎస్‌బిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిందన్నారు. డేటా డీకోడింగ్, దాతలు, విరాళాలను సరిచూడటమనేది సంక్లిష్టమైన ప్రక్రియ అని, వచ్చే జూన్ 30వరకు గడువు కావాలని కోర్టును ఎస్బీఐ కోరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ గొప్పగా చెప్పుకుంటున్న 'డిజిటల్ ఇండియా' కాలంలో అత్యాధునిక బ్యాంకింగ్ ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన గడువే చాలా ఎక్కువ అని, ఇప్పుడు అది కూడా చాలదంటూ ఎన్నికల తర్వాత చూస్తామంటూ ఎస్బీఐ కోరడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోందన్నారు. ఎన్నికల బాండ్లను 'చట్టబద్ధమైన రాజకీయ అవినీతి'గా మార్చేసుకొని బీజేపీ కోట్లకు పడగలెత్తిన నేపథ్యంలో ఆ అవినీతిని రక్షించుకునే దుర్మార్గమైన ఎత్తుగడల్లో భాగంగానే ఎస్బీఐ ద్వారా బీజేపీ ఈ దొడ్డిదారి వ్యూహాలు పన్నుతోందని విమర్శించారు.డేటాను డీ కోడ్ చేసి, దాతలను, విరాళాలను మేచింగ్ చేయడమనేది చాలా సంక్లిష్టమైన ప్రక్రియ అని ఎస్బిఐ చెప్పటం దారుణం అన్నారు. ఒక్క మౌస్ క్లిక్‌తో అన్నీ క్షణాల్లో జరిగిపోతాయంటూ 'డిజిటల్ ఇండియా' గురించి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న సమయంలో ఎస్బీఐ ఇలా కోరడం పట్ల అందరికీ సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ మొత్తం ఎన్నికల బాండ్ల వ్యవహారంలో అతిపెద్ద లబ్ధిదారు బీజేపీనే అన్నది కాదనలేని సత్యం అన్నారు. 2022-23 చివరినాటికి మొత్తంగా ఈ పథకం ద్వారా రూ.12 వేల కోట్లు రాగా అందులో 6500 కోట్లు బీజేపీకి వెళ్లాయన్నారు. ఇటువంటి కీలకమైన విషయంలో వివరాల అందచేతకు నాలుగు మాసాల సమయం కావాలని ఎస్బీఐ కోరడాన్ని ప్రతిపక్ష నేతలు, ప్రముఖులు పలువురు ప్రశ్నిస్తున్నారన్నారు. ఎస్బీఐ అడిగిన జూన్ 30కల్లా లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ కూడా ముగిసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోయినపల్లి వీరబాబు, కిలారి సురేష్, నిమ్మతోట ఖానా, బిళ్ళా విశ్వనాథం, మల్లికార్జున్ రావు, ఏసుపోగు బాబు, మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు కుమారుడి వివాహ పత్రిక ను అందజేసి, ఆహ్వానించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ - శేష మన్నో జ్యోతి వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును స్వగృహంలో కలిసి కుమారుడి వివాహ పత్రిక అందజేసి, ఆహ్వానించారు. నామ వెంట ఆయన కుమారుడు భవ్య తేజ కూడా ఉన్నారు.



# ఎందరో అభాగ్యులకు అండగావైరా లయన్స్ క్లబ్

### ఎన్నారై ఫౌండర్ బాబా బయ్యన్న

### సేవే లక్ష్యంగా ముందడుగు వేస్తుందని ప్రశంసలు.





**వైరాసూర్యమేజర్ న్యూస్:** సమాజంలో ఎంతో మంది దారిథ్యానికి దిగువున జీవన కొనసాగిస్తున్నారని ఎందరో అభాగ్యులు అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైరా లయన్స్ క్లబ్ ప్రజాదరణ పొందుతుందని ఎన్నారై ఫౌండేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న పేర్కొన్నారు వైరా లోని నిమిషాంబిక కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన లగడపాటి రీజన్ మీట్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు అట్టడుగున నిరుపేదలకు విశిష్ట సేవలందించి వారిని సమాజంలో గుర్తింపు తీసుకోరాడానికి వైరా లయన్స్ క్లబ్బులు అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు నిరుపేదలకు రోగులకు విద్యార్థులకు వికలాంగులకు కంటి చూపు కోల్పోయిన వారికి పలు రీతిలో లయన్స్ క్లబ్ సేవలందిస్తుందని ఎంతోమందికి తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు. అనంతరం జిల్లా 320 ఈ గవర్నర్ శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోనే వైరా లయన్స్ క్లబ్ వివిధ రకాల సేవలు అందించి గత 15 సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయిలో కూడా మనల్ని పొంది ఎన్నో అవార్డులు అందుకుందని అన్నారు. గాట్ అ%శీ%బాసిడర్ డాక్టర్ కాపామురళీకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ టు నంబూరి మధుసూదన్ రావు లు మాట్లాడుతూ పుతుంబాక కృష్ణమూర్తి స్థాపించి నాటి నుండి ఈనాటి వరకు గత 15 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు పర్మినెంట్ ప్రాజెక్టులుక్లబ్ చేపట్టిందని అన్నారు విద్యార్థులకు చేయూత నిచ్చి వారిని వారిని జీవితాలు స్థిరపడేట్టు చేసిందని క్లబ్ ద్వారా సేవలందు కున్న విద్యార్థులు మరలా వారు ఇంకొకరు సేవ చేయడానికి వీలు కల్పించామని అన్నారు. సేవా కార్యక్రమాలో సమాజం సేవలు అ%శీ%దించే సంస్థ ఏదైనా ఉందంటే అది ఒక లయన్స్ క్లబ్ ప్లాట్ ఫామ్ మాత్రమేనని వారు పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా చేసిన అధ్యక్షులు అందరూ మంచిగా పనిచేసే సేవలందించారని వారన్నారు. గత మూడు సంవత్సరాలుగా అనేకమందికి జీవనోపాధి కల్పించడానికి కుట్టు మిషన్లు అందిస్తున్నామని విద్యార్థులకు లాప్టాప్ లు రాయతీతో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మనిషి సమాజంలో ఏదో ఒక సేవ చేసినప్పుడే తృప్తి కలుగుతోందని పేద ప్రజలకు సహాయం చేసేందుకు ప్రతి ముందుకు రావాలని సూచించారు. రీజియన్ మీట్ లో ముఖ్య అతిథి చేతులు మీదుగా నిరుపేద మహిళలకు 5 కుట్టు మిషన్లు రెండు తోపుడుబండ్లను అందించారు అనంతరం జిల్లాలను 9 క్లబ్బులు ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ బ్యానర్ ప్రజెంటేషన్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి ముఖ్య అతిథులు పరిశీలించారు క్లబ్బుల అవార్డులను క్లబ్బులకు మెమొంటోలను రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందించారు. అనంతరం లగడపాటి ప్రభాకర్ రావు దంపతులను ఘనంగా సన్మానించారు రీజియన్ మీట్ శ్రీ కార్యక్రమంలో జిల్లా గాట్ అంబాసిడర్లు డాక్టర్ యానాల మోహన్ రెడ్డి దారా కృష్ణారావు మోత్కూరి మురళీధర్ రావు యాచవరపు రంగారెడ్డి రీజియన్ మీట్ కోఆర్డినేటర్ జిఎంటి ఉండ్రు శ్యాంబాబు జిల్లా సెక్రెటరీ సాతులూరి సత్యనారాయణ సతీష్ కుమార్ కోడె కొమ్మినేని భారతి జీఎస్టీ కోఆర్డినేటర్ జెల్ల దశరథ్ జీఈటి కోఆర్డినేటర్ శివ శంకర్ సింహాద్రి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ గ్రేట్ విజన్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత జోన్ లో ఉన్న 9 క్లబ్బుల సభ్యులు బాధ్యులు జోన్ చైర్మన్లు రీజియన్ సెక్రెటరీ ఏడు నూతల బుచ్చి రామారావు వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు కొత్త వెంకటేశ్వరరావు పులి కృష్ణార్జున రావు నాగమల్లేశ్వరి నాగేశ్వరరావు గద్దె నీరజ చింతలపూడి వెంకటేశ్వరరావు రాయపూడి వెంకటేష్ మరికంటి గోపాల్ మరికంటి శివ అబ్బూరిరమేష్ డాక్టర్ కోటయ్య మాదినేని దుర్గాప్రసాద్ ఏపూరి రాజారావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి డాక్టర్ కాప చంద్రకళ వైరా లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## డిస్టిక్ వి 106 ఏ జిల్లా ప్రథమ మైక్రో క్యాబినెట్ మరియు క్యాబినెట్ సమావేశము




### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లోనే మొట్టమొదటిగా తయారుచేసిన జిల్లా డైరెక్టరీ ఆవిష్కరణ

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** డిస్టిక్ వి 106 ఏ జిల్లా ప్రథమ మైక్రో క్యాబినెట్ మరియు క్యాబినెట్ సమావేశము జిల్లా గవర్నర్ వివన్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఖమ్మంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు గల ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగినది . మైక్రో క్యాబినెట్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్మినిస్ట్రేషన్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ వివన్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ జిల్లాలోని ఆఫీసర్లకు జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో చేయవలసిన కార్యక్రమాల గురించి తగు సలహాలు సూచనలు అందించారు .ఆ తర్వాత జరిగిన ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు వివన్ యాద నాగేశ్వరరావు ఈ రెండు నెలలు జిల్లాలో జరిగిన కార్యక్రమాలు తెలుసుకొని పిఎస్టి లను జిల్లా కార్యవర్గాన్ని అభినందించారు . ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లోనే మొట్ట మొదటిగా తయారుచేసిన జిల్లా డైరెక్టరీ ని ఆవిష్కరించారు . ఇదే రీతిలో జిల్లాను సంవత్సరం మొత్తం పరుగులు పెట్టియాలని ఐఈసీలకు మార్గ నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్లు చిధిరాల లింగయ్య కడవెండి శ్రీనివాస్ , రేగూరి హనుమంతరావు , పోలిశెట్టి శివ కుమార్ , ఎర్రం సుజాత , దోసపాటి వెంకటేశ్వరరావు , జిల్లా కార్యవర్గం గోళ్ల రాధాకృష్ణమూర్తి , మాశెట్టి వరప్రసాద్ , దారా నరసింహారావు , దారా మల్లికార్జునరావు , రేగురి వాసవి , వూటూరు లక్ష్మీనరసింహారావు , గెల్లా కృష్ణారావు , ఓలేటి బాబురావు , అత్తులూరి పురుషోత్తం రావు , రేపాక రాజ మనోహర్రావు , కడవెండి విశ్వనాథ గుప్తా మరియు జిల్లా కార్యవర్గం జిల్లాలోని 49 క్లబ్బుల కార్యవర్గాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .






## నేడు కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



**సూర్య బ్యూరో/కూసుమంచి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో మంగళవారం పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 9గంటల నుంచి కూసుమంచి, మధ్యాహ్నం 2గంటల నుంచి తిరుమలాయపాలెం మండలాల్లో జరిగే పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.